PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

గురువారం 23-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :48 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## ఇది మంచి ప్రయత్నం..
### కానీ పుతిన్ అంగీకరిస్తారో లేదో: జెలెన్‌స్కీ



రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొంత కాలంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే యుద్ధం ఆపేందుకు ఇటీవల ఆయన కొన్ని ప్రతిపాదనలు చేశారు. వారు ఎక్కడున్నారో అక్కడే యుద్ధాన్ని ఆపి చర్చలు జరపాలని ఇరుదేశాలకు సూచించారు. ఈ విషయంపై తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందించారు. పేజి 2లో ▶

## భారీగా దిగొచ్చిన పసిడి..
### ఒక్క రోజులోనే రూ.9వేలు తగ్గిన బంగారం



హైదరాబాద్: రికార్డు ధరలతో ఇటీవల ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు తాజాగా కాస్త దిగొస్తున్నాయి. హైదరాబాద్‌లో బుధవారం పసిడి ధర భారీగా పడిపోయింది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.9వేలకు పైగా తగ్గడం గమనార్హం. అటు వెండి ధర కూడా దిగొచ్చింది.బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 గ్రాముల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,25,250కి పడిపోయింది. పేజి 2లో ▶

## ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి



- ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.
- నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్ష నిర్వహించారు.
- నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.
- అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

2 లో

## భారత్‌లో పెట్టుబడులకు ఏపీ గేట్ వేగా మారింది: మంత్రి లోకేశ్



భారత్–ఆస్ట్రేలియా వాణిజ్యంలో ఏపీది కీలక పాత్ర అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. భారత్‌లో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా ఉందన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న లోకేశ్.. బ్రిస్బేన్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భారత్–ఆస్ట్రేలియా మధ్య స్నేహపూర్వక ద్వైపాక్షిక వాణిజ్యం కొనసాగుతోందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాలు అమలవుతున్నాయని చెప్పారు. గత 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు ఒప్పందం జరిగిందని వివరించారు.

ఏపీలో పారిశ్రామికవేత్తల కోసం సులభతర పాలసీలు అమలుచేస్తున్నట్లు చెప్పారు ఆర్సెలార్ మిత్తల్ సంస్థ రూ.1.35 లక్షల కోట్లతో అనకాపల్లి సమీపంలో దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ నిర్మించబోతోందని వివరించారు. ప్రస్తుతం భారత్‌లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గేట్ వేగా మారిందన్నారు. నవంబర్‌లో 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్–2025కి హాజరుకావాలని ఆస్ట్రేలియా పారిశ్రామికవేత్తలకు లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




సైన్స్, సాంకేతిక, అంతరిక్ష రంగాలకు హైదరాబాద్ నగరం కేంద్రంగా నిలుస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాయదుర్గం జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో గ్లోబల్ ఈవెంట్స్ ఆఫ్ పయనీరింగ్ అండ్ అడ్వాన్సింగ్ క్వెస్ట్ (జియో ప్యాక్) ఆధ్వర్యంలో 2 లో

## ప్రభుత్వ కార్యక్రమాలపై 75.1 శాతం ప్రజలు సంతృప్తి: మంత్రి పార్థసారథి



కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రానికి రూ.7.65 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి అన్నారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా 7.28 లక్షల ఉద్యోగాలను కల్పించినట్లు తెలిపారు. అమరావతిలో మంత్రి మీడియాతో మాట్లాడారు. పేజి 2లో ▶

## విద్యాసంస్థలకు బకాయిలు చెల్లించాలి.. లేదంటే తీవ్ర పరిణామాలు: బండి సంజయ్



హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరికాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. హైదరాబాద్ నల్లకుంటలోని శంకర మఠాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. పెండింగ్ ఫీజులన్నీ చెల్లించేవరకు విద్యాసంస్థలకు అండగా ఉంటామన్నారు. ప్రభుత్వ ఒత్తిడికి విద్యాసంస్థల యాజమాన్యాలు లొంగవద్దని సూచించారు. వాయిదా పద్ధతుల్లో చెల్లింపులకు అంగీకరించవద్దన్నారు. ప్రభుత్వాన్ని బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులతో బ్లాక్‌మెయిల్ చేస్తారా అని ప్రశ్నించారు."బిహార్ ఎన్నికలకు డబ్బులు ఇక్కడి నుండే పంపుతున్నారు కదా.. విద్యార్థుల భవిష్యత్తు కోసం బకాయిలు చెల్లించలేరా? తక్షణమే వాటిని చెల్లించాలి.

2లో ▶

## షోరూమ్‌లోనే వాహనాల రిజిస్ట్రేషన్.. పరిశీలిస్తున్నాం: మంత్రి పొన్నం



హైదరాబాద్: దిల్లీలో కాలుష్యం ఎలా ఉందో అందరం చూస్తూనే ఉన్నామని.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ప్రణాళికలు చేపట్టినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

## గోండు బెబ్బులి కుమ్రం : కేటీఆర్



ఆదివాసీ యోధుడు.. తిరుగుబాటు వీరుడు.. గోండు బెబ్బులి కుమ్రం (కొమురం) భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు. బీఆర్ఎస్ హయాంలో, కేసీఆర్ నేతృత్వంలో కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తిగా పాలన అందించామని గుర్తుచేశారు. వారి ఆశయాల సాధన దిశగా పయనించామని తెలిపారు. ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం, సీఎంఎస్టీఈఐ స్కీం ద్వారా గిరిజన బిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం.. కుమ్రం భీమ్ స్ఫూర్తిగా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీమ్ పేరు పెట్టుకున్నందుకు, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేసినందుకు, హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీమ్ పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించినందుకు గర్విస్తున్నామన్నారు. అస్తిత్వ పోరాటాలకు ప్రతీకగా నిలిచిన కుమ్రం భీమ్‌కు జోహార్లు తెలిపారు.

## హరీశ్‌రావును విమర్శిస్తే ఊరుకోం
### ఎన్నికల హామీలు అమలు చేయాలి : గ్యాదరి కిశోర్



## మనస్తాపంతో భార్య, బాధతో భర్త ఆత్మహత్య
### ప్రేమించి పెళ్లి చేసుకున్న కొద్దిరోజులకే విషాదం



# ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి

బయో ఇన్‌స్పైర్డ్ ఫ్రాంటియర్స్–2025 సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శాస్త్ర, సాంకేతిక రంగాలకు చెందిన పరిశోధన సంస్థలు, పరిశ్రమలు హైదరాబాద్‌లో స్థాపించి బీజం వేశారని అన్నారు. నాటి నుంచి బీడీఎల్, డీఆర్‌డీవో, రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ తదితర ప్రఖ్యాత సంస్థలు అభివృద్ధి చేస్తూ వస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలో నగరంలో ఐఐటి, ట్రిపుల్ ఐటీ, హెచ్‌సీయూ, ఉస్మానియా యూనివర్సిటీ వంటి విద్యా సంస్థలు శాస్త్ర సాంకేతిక రంగాలకు దన్నుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఫార్మా, ఐటీ, రక్షణ వంటి అనేక రకాల క్లస్టర్స్‌లో పరిశ్రమలు ఏర్పాటయ్యాయన్నారు. అంతరిక్షరంగంలోనూ క్లస్టర్ ఏర్పాటు చేసి ఆ ఇండస్ట్రీని ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పేస్ టెక్నాలజీలో ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జియో ప్యాక్ సీఈఓ, వ్యవస్థాపకుడు ముర్తజ కురసాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలపై 75.1 శాతం ప్రజలు సంతృప్తి: మంత్రి పార్థసారథి

మొదటి పేజీ తరువాయి

“ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు ఆర్టీజీఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై 75.1 శాతం ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని సర్వేలో తేలింది. ఇప్పటి వరకు పట్టణ ప్రాంతాల్లో 50 వేల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మరిన్ని ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అర్బన్ ప్రాంతాల్లో వచ్చే నెల 5 వరకు అర్హుల ఎంపిక ప్రక్రియ కోసం సర్వే చేపడుతున్నాం. పట్టణాల్లో ఇళ్లు లేని పేదలు వచ్చేనెల 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చుప్రభుత్వంలో ఎక్కడైనా, ఏదైనా తప్పు జరిగినప్పుడు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనడంలో తప్పులేదు. కొన్ని పత్రికలు కావాలనే తప్పుడు రాతలు రాస్తున్నాయి. ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో పీపీపీ విధానం అమలుపై వైకాపా నిరసనలను తీవ్రంగా ఖండిస్తున్నాం” అని మంత్రి పార్థసారథి అన్నారు.

## రవాణాశాఖ కీలక నిర్ణయం.. తెలంగాణలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు



హైదరాబాద్: తెలంగాణ రవాణాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ సాయంత్రం 5గంటల నుంచి రాష్ట్రంలోని అన్ని చెక్ పోస్టులను రద్దు చేస్తున్నట్టు రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు.జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలు సంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

# ఇది మంచి ప్రయత్నం..

మొదటి పేజీ తరువాయి

ట్రంప్ చేసిన ప్రతిపాదనలు సరైనవేనని..రాజీ చేయడానికి ఇది మంచి ప్రయత్నమని సమర్థించారు. అయితే దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్ అంగీకరిస్తారో లేదో అని అనుమానం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని తాను అమెరికా అధ్యక్షుడికి కూడా తెలియజేసినట్లు వెల్లడించారు.ఇటీవల ట్రంప్, పుతిన్ ఫోన్ కాల్‌లో మాట్లాడుకున్నారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ లోని అత్యంత కీలకమైన దొనెట్స్క్ ప్రాంతాన్ని తమకు అప్పగించాల్సిందేనని రష్యా అధ్యక్షుడు పట్టిబట్టినట్లు పలు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటి తమ సేనల ఆధీనంలో ఉన్న జపొరిజియా, ఖేర్సాన్‌లను ఉక్రెయిన్‌కు అప్పజెప్పేందుకు పుతిన్ సానుకూలతను వ్యక్తం చేశారని.. దీనికి ప్రతిగా ఉక్రెయిన్ దొనెట్స్క్ ప్రాంతాన్ని సంపూర్ణంగా తమకు అప్పగించాలని కోరినట్లు వాషింగ్టన్ పోస్టు కథనంలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో ట్రంప్ ఇరుదేశాల నేతలకు పలు ప్రతిపాదనలు చేశారు.

**ఉక్రెయిన్‌పై రష్యా దాడి..**

ఉక్రెయిన్‌లోని పలు ప్రాంతాలపై మంగళవారం అర్ధరాత్రి రష్యా డ్రోన్..క్షిపణి దాడుల (%=బంంఖుఅ ఎతీశీఅవ, ఎఱంంఱశ్రీవ ఖ్ఱుఎ%)కు పాల్పడింది. ఈ దాడుల్లో ఓ చిన్నారి సహా ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లోని పలు ఇంధన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకొని..బుధవారం కూడా రష్యా దాడులకు పాల్పడినట్లు తెలిపారు. ఈ దాడిలో 18మంది గాయపడినట్లు కీవ్ పరిపాలన అధిపతి తైమూర్ వెల్లడించారు. దాడి కారణంగా దేశవ్యాప్తంగా అత్యవసర విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. విద్యుత్‌ను పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాగా యుద్ధం ముగింపుపై త్వరగా ఓ నిర్ణయం తీసుకోవాలని ట్రంప్ పుతిన్‌కు సూచించినప్పటికీ కీవ్‌పై మాస్కో దాడులు కొనసాగిస్తుండడం గమనార్హం.

# భారీగా దిగొచ్చిన పసిడి..

## ఒక్క రోజులోనే రూ.9వేలు తగ్గిన బంగారం

మొదటి పేజీ తరువాయి

22 క్యారెట్ల ధర రూ.1,14,843గా ఉంది. ఇక వెండి ధర దాదాపు రూ.7వేలు తగ్గింది. నేడు కేజీ వెండి ధర రూ.1,58,000 పలుకుతోంది. వెండి ధర వారం రోజుల్లో దాదాపు రూ.28వేలు తగ్గింది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,022 డాలర్లకు పడిపోయింది. వెండి ధర 47.84 డాలర్లకు చేరింది.

ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# అల్పపీడనం ప్రభావం..

## ఏపీలో 6 జిల్లాలకు రెడ్ అలర్ట్



అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. నేడు ఏపీలోని ప్రకాశం, వైఎస్ఆర్ కడప, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. పల్నాడు జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలతో పాటు రాయలసీమలోని పలు చోట్ల వర్షం పడుతోంది.

నెల్లూరు జిల్లాలో నాలుగు రోజులుగా వర్షం కురుస్తోంది. ఏఎస్ పేట వద్ద గాలులకు చెట్లు విరిగిపడ్డాయి. పలు చెరువుల్లోకి వరద నీరు భారీగా చేరుతోంది. చేజెర్ల, అనంతసాగరం ప్రాంతాల్లో వరి పంట నీటమునిగింది. భారీ వర్షాల నేపథ్యంలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. విద్యా సంస్థలకు కలెక్టర్ హిమాన్షు శుక్లా సెలవు ప్రకటించారు. పోలీసు, రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాల దృష్ట్యా కలెక్టరేట్‌లో 0861 2331261, 79955 76699 నంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

కడప జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. రహదారులపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. కాలువల్లో వ్యర్థాలు, చెత్తా చెదారాన్ని నగరపాలక సిబ్బంది తొలగిస్తున్నారు. అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు.

పొంచి ఉన్న వాయుగుండం ముప్పు రాష్ట్రానికి వాయుగుండం ముప్పు పొంచి ఉంది. నైరుతి బంగాళాఖాతం–ఉత్తర శ్రీలంక మధ్య అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ వాయవ్యంగా కదిలి నైరుతి, పశ్చిమ బంగాళాఖాతం మధ్య మధ్యాహ్నం వాయుగుండంగా మారే అవకాశముంది. వాయవ్యంగా కదిలి 24 గంటల్లో వాయుగుండం మరింత బలపడే అవకాశముంది. ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా వైపు వాయుగుండం కదిలే అవకాశముంది. తమిళనాడు, కేరళలో వాతావరణ శాఖ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. మధ్యాహ్నం నుంచి తీరం వెంట 30–45 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందిని తెలిపారు.

# షోరూమ్‌లోనే వాహనాల రిజిస్ట్రేషన్.. పరిశీలిస్తున్నాం: మంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి

“రవాణాశాఖ కార్యాలయాల్లో మధ్యవర్తులు లేకుండా చేస్తాం. ఈ శాఖలో ఏఐ వినియోగాన్ని మరింత పెంచాలని నిర్ణయించాం. ఎలక్ట్రిక్ వాహనాలపై రూ.577 కోట్ల పన్ను మినహాయింపు ఇచ్చాం. దీంతో ఆ వాహనాల విక్రయాలు 0.03 శాతం నుంచి 1.30 శాతానికి పెరిగాయి. వాహన సారథి పోర్టల్‌ను పూర్తిగా అందుబాటులోకి తెచ్చాం. రాష్ట్రంలో వాహనాల సంఖ్య 1.70 కోట్లకు చేరింది. షోరూమ్‌లోనే వాహనాల రిజిస్ట్రేషన్ చేసే అంశంపై ఆలోచన చేస్తున్నాం. ప్రజలు సహకరిస్తేనే.. ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుంది” అని మంత్రి పొన్నం అన్నారు.

## హరీశ్‌రావును విమర్శిస్తే ఊరుకోం

మొదటిపేజీ తరువాయి

హామీలు అమలు చేయడం చేతకాదు గానీ, ప్రతిపక్షాలపైనే విమర్శలు చేయడం చేతనేతదా అని మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాలు విసరడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సొల్లు లక్ష్మణ్, దున్నపోతు అని అన్నా కూడా స్పందించని వ్యక్తి.. ఇవాళ హరీశ్‌రావుకు సవాలు విసరడం సిగ్గుచేటని విమర్శించారు. రాహుల్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన చామల కిరణ్‌కుమార్ రెడ్డి కూడా నీతులు చెబుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గ్యాదరి కిశోర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ కేబినెట్‌లో జరిగిన విషయాలపై మాత్రమే హరీశ్‌రావు మాట్లాడారని తెలిపారు. హరీశ్‌రావు కాలి గోటికి సరిపోని వాళ్లు కూడా సవాలు విసురుతున్నారని మండిపడ్డారు. అడ్లూరి లక్ష్మణ్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడారని అన్నారు. మంత్రి అడ్లూరిని పట్టుకుని మరో మంత్రి పొన్నం ప్రభాకర్ దున్నపోతు అన్నప్పటికీ స్పందించలేదని అన్నారు. పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై గుడికి వెళ్లి ప్రమాణం చేస్తావా అని సవాలు విసిరారు. గజినీ మహ్మద్‌లాగా ఐదుసార్లు పోటీ చేశాక అడ్లూరి లక్ష్మణ్ గెలిచి.. చివరకు మంత్రి అయ్యారని అన్నారు. నియోజకవర్గంలో అడ్లూరి లక్ష్మణ్‌ను సొల్లు లక్ష్మణ్ అని అంటారని.. నువ్వు చెప్పే సొల్లు మేం వినాలా అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరులకు గన్‌మెన్లను ఎందుకు ఇస్తారని ఆమె అడిగారని తెలిపారు. డెక్కన్ సిమెంట్ కమీషన్ల కోసమే గొడవంతా జరిగిందని.. దీనిపై సీఎం పిలిచి సెటిల్‌మెంట్ చేయలేదా అని నిలదీశారు. రోహిన్ రెడ్డి, కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ ఇద్దరూ కలిసి తుపాకీ పెట్టి బెదిరించారని కొండా సురేఖ కుమార్తె చెప్పారని.. ఇంతకు ఆ తుపాకీ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ఇంత చేస్తున్న మీది దండుపాళ్యం బ్యాచ్ కాకపోతే ఇంకేటని నిలదీశారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి జడ్పీటీసీగా పోటీ చేస్తే వంకాయ గుర్తుపై 100 ఓట్లు వచ్చాయని గ్యాదరి కిశోర్ కుమార్ తెలిపారు. చామల ఒక చీటర్ అని.. రాహుల్ సంతకాన్ని ఫోర్జరీ చేస్తే.. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. వీళ్లంతా ఓటీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు అని.. ఒక్కసారి మాత్రమే గెలిచారని.. మళ్లీ గెలవరని పేర్కొన్నారు. ఇదంతా చూస్తుంటే ఆలీబాబా 40 మంది దొంగలు కాదు.. సీఎం .. ఆ నలుగురు దొంగల్లా అనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇకపై హరీశ్‌రావు మీద మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడండి అని హెచ్చరించారు. మీరు ఒక్కటంటే మేం వంద అంటామని అన్నారు.

# మనస్తాపంతో భార్య, బాధతో భర్త ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

ఆరేళ్లుగా ప్రేమించి పెద్దలను ఒప్పించి మరీ పెళ్లి చేసుకున్నారు. కానీ చిన్న చిన్న విషయాలకే మనస్తాపానికి గురై ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. దసరా రోజు భర్త తిట్టాడనే మనస్తాపంతో పెళ్లయిన వారం రోజులకే క్షణికావేశంలో భార్య బలవన్మరణానికి పాల్పడింది. తన వల్లే తన అర్ధాంగి చనిపోయిందనే మనస్తాపంతో దీపావళి నాడు భర్త కూడా తనువు చాలించాడు. అలా సక్సెస్ అయ్యిందనుకున్న వారి లవ్‌స్టోరీ.. పెళ్లయిన నెలలోపే విషాదాంతంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలోని వడ్డెర కాలనీలో ఎదురెదురు ఇండ్లలో ఉండే సంతోష్, గంగోత్రి ఆరేళ్లుగా ప్రేమించుకున్నారు. తమ ప్రేమను పెద్దలకు చెప్పి ఒప్పించి సెప్టెంబర్ 26న పెళ్లి కూడా చేసుకున్నారు. దసరా పండుగ కావడంతో ఈ నెల 2వ తేదీ న దంపతులిద్దరూ గంగోత్రి ఇంటికి వెళ్లారు. అక్కడ మాంసం కూరలో కారం ఎక్కువైందని గంగోత్రిని సంతోష్ మందలించాడు. దీంతో మనస్తాపం చెందిన గంగోత్రి.. అదే రోజు రాత్రి అత్తారింటికి వెళ్లాక దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ప్రేమించి పెళ్లిచేసుకున్న అమ్మాయి తన కారణంగానే తనువు చాలించిందని సంతోష్ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. మనసు బాగోలేకపోవడంతో దీపావళి పండక్కి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నివాసం ఉండే తన అక్క దగ్గరకు వెళ్లాడు. అక్కడే మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకున్నాడు. ఇలా భార్యాభర్తలిద్దరూ కూడా నెలలోపే మరణించడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

## విద్యాసంస్థలకు బకాయిలు చెల్లించాలి.. లేదంటే తీవ్ర పరిణామాలు: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి మంత్రులను రోడ్లపై తిరగనీయం. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలకు సంబంధించి భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. గత పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలన, ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో ఈ నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదు. జూబ్లీహిల్స్‌లో భాజపా గెలవడం ఖాయం” అని బండి సంజయ్ తెలిపారు.

కేంద్ర మంత్రి అమిత్ షాకు బండి సంజయ్ ‘ఎక్స్’ వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. “నాకు రాజకీయ మార్గదర్శి, గురువు అమిత్ షా. దేశం ఫస్ట్ అనే ఆలోచనతో జీవించే, శ్వాసించే నేత ఆయన. రాజకీయాలను వ్యూహంతో, సేవతో చూడగల తత్వాన్ని అమిత్ షా నుంచే నేర్చుకుంటున్నా. ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా అయోమయానికి గురికాకుండా ప్రశాంత మనసుతో ఆలోచించే నాయకుడు ఆయన. దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో నిండు నూరేళ్లు జీవించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా” అని బండి సంజయ్ తెలిపారు.

## మరావతిలో ప్రపంచ స్థాయి గ్రంథాలయం..

దుబాయ్ లోని ప్రముఖ రియాల్టి సంస్థ శోభా గ్రూప్ ఫౌండర్ చైర్మన్ పీఎన్సీ మీనన్‌తో సీఎం సమావేశం అయ్యారు.పీ4 విధానంలో జీరో పావర్టీకి ప్రభుత్వ పరంగా చేస్తున్న ప్రయత్నాలను చంద్రబాబు వివరించారు. రాజధానిని ప్రపంచంలో అత్యుత్తమ నగరంగా నిర్మిస్తున్నట్టు తెలిపారు. శోభా రియాల్టి సంస్థ కూడా ఇందులో భాగస్వామి కావాలని ఆహ్వానించారు. ఏపీకి వచ్చి రాజధాని నిర్మాణాన్ని పరిశీలించాలని పీఎన్సీ మీనన్‌ను కోరారు. శోభా రియాల్టీ లాంటి దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు సరైన గమ్యస్థానం ఏపీ అని వివరించారు. 3 ఏళ్లలో అమరావతిలో రహదారులు, నీటి సదుపాయం, నైపుణ్యం ఉన్న మానవ వనరులు వంటి మౌలిక సదుపాయాలు సిద్ధం అవుతాయని తెలిపారు. విశాఖలో గూగుల్ డేటా ఏఐ హబ్, అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు కానున్నాయని వివరించారు. రాష్ట్రంలోని తిరుపతి, విశాఖ, అమరావతి లాంటి నగరాలకు ప్రతిష్టాత్మక సంస్థలు వస్తున్నాయని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి ప్రణాళికలు, కార్యక్రమాలను శోభా గ్రూప్ ఛైర్మన్ పీఎన్సీ మీనన్.. సీఎం చంద్రబాబుకు గుర్తు చేశారు. వచ్చే నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే

## సీట్లపై కుదరని సయోధ్య.. లాలూతో అశోక్ గహ్లోత్ భేటీ

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై ప్రతిపక్ష ‘మహాగఠ్‌బంధన్’లో ఏకాభిప్రాయం కుదరలేదు. కొన్ని స్థానాల్లో కూటమికి చెందిన కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్ష పార్టీల మధ్యే పోటీ నెలకొంది. ఈ క్రమంలోనే ఆర్జేడీతో నెలకొన్న విభేదాలకు తెరదించేందుకు కాంగ్రెస్ సీనియర్ నేత, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ రంగంలోకి దిగారు. బుధవారం ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్‌తో సమావేశమయ్యారు.

“బిహార్ లో ప్రతిపక్ష కూటమి గెలవడం ఎంతో ముఖ్యం. మహారాష్ట్రలో ‘మహావికాస్ అఘాడీ’ ఓటమి తర్వాత వస్తున్న ఎన్నికలు ఇవి. బిహార్ ఎన్నికలు జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తాయి. సమాజంలో విభజనలకు కారణమైన, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిన ఎన్డీయేను ఓడించాల్సిన అవసరం ఉంది. బిహార్ ప్రజలు ఈ పని చేయగలరు” అని



లాలూతో భేటీ అనంతరం గహ్లోత్ మీడియాతో మాట్లాడారు. గురువారం మీడియా సమావేశం నిర్వహించనున్నామని, అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతామన్నారు.

ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించేందుకు కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవంం%) సిద్ధంగా ఉందా? అనే ప్రశ్నకు నేరుగా సమాధానం ఇచ్చేందుకు గహ్లోత్ నిరాకరించారు. “రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ మధ్య మంచి అనుబంధం ఉంది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ‘ఓటర్ అధికార్ యాత్ర’లో ఇది నిరూపితమైంది. ఇరునేతలు రాష్ట్రమంతా పర్యటించారు. వారు సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటారు” అని తెలిపారు. ఎన్డీయే కూటమిలో తమకన్నా ఎక్కువ విభేదాలు ఉన్నాయని విమర్శించారు.

బిహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 143 సీట్లలో ఆర్జేడీ, 61 సీట్లకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించాయి. దాదాపు ఐదు నియోజకవర్గాల్లో ఈ రెండు పార్టీల అభ్యర్థులూ బరిలో ఉన్నారు. మరో మూడు సీట్లలోనూ సొంత కూటమి అభ్యర్థులపై హస్తం పార్టీ పోటీకి దిగింది. అంతకుముందు పట్నా విమానాశ్రయంలో గహ్లోత్ ఈ వ్యవహారంపై మాట్లాడుతూ.. ఐదు– పది సీట్లలో స్నేహపూర్వక పోటీ పెద్ద విషయం కాదని వ్యాఖ్యానించారు. లాలూతో భేటీ అనంతరం.. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ నాటికి సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొనడం గమనార్హం.

# దోపిడి,పీడన లేని సమాజం కోసం పోరాడుదాం..

### – తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కోకన్వీనర్ కన్నెగంటి రవి...




**సికింద్రాబాద్, అక్టోబర్ 22 (మేకార్తీ దినపత్రికప్రతినిధి):**
దోపిడి, పీడన లేని సమాజం కోసం పోరాడాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కోకన్వీనర్ కన్నెగంటి రవి సూచించారు. ఈ మేరకు గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సికింద్రాబాద్ నియోజకవర్గంలోని లాలపేట్ లో కొమురెల్లి బాబు అధ్యక్షతన సిపిఐ నూరు వసంతాల సందర్భంగా "సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లు పరిష్కార మార్గాలు "అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్నెగంటి రవి హాజరై మాట్లాడారు. పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించిన అనేక సమస్యలలో నిరుద్యోగం, పేదరికం, పర్యావరణ విధ్వంసం. కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడం, రైతుల ఆత్మహత్యలు, యువతను గంజాయి మత్తు పదార్థాలకు బానిసలుగా చేయటం, మానవ సంబంధాలలో వచ్చిన పెను మార్పులు జరిగాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వము కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలను కాపాడటం కోసం మాత్రమే వనరులను వారికి కట్టబెడుతూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో వైఫల్యం చెందిన పాలకులు యువతను మత రాజకీయాల వైపు దారి మళ్లిస్తూ తమ అధికార పీఠాన్ని కాపాడుకుంటున్నారనీ చెప్పారు. సమస్యలను పరిష్కరించలేని పాలకవర్గం డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలను యదేచ్ఛగా వినియోగించేలా చూస్తున్నారనీ, సమాజంలో మత్తుకు బానిస అయిన యువత స్వంత కుటుంబ సభ్యుల పైనే దాడులకు తెగబడుతున్నారనీ చెప్పుకొచ్చారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ మాట్లాడుతూ.. బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుంచి మొదలుకొని నేడు కొనసాగుతున్న పాలకవర్గాని కి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి ప్రజలకు హక్కులను సాధించటం జరిగిందన్నారు. ఈ పోరాటంలో అనేకమంది మెరికలు లాంటి యువకిశోరాలు తమ జీవితాలను త్యాగాలు చేయడం జరిగిందనీ అన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు పాదం పెడుతుందని తెలిపారు. విద్యార్థి ,యువజన, కార్మిక, మహిళ, సబ్బండ వర్గాల ప్రజల ప్రయోజనాల కోసం సంఘాలను నిర్మించి సమాజ మార్పులో భాగం చేస్తామన్నారు. బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను స్కూళ్ల లో చేర్పించి వారికి ఉచిత నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే సమాజంలో మార్పు వస్తుందనీ అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ మాట్లాడుతూ సాంస్కృతిక ఉద్యమాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సికింద్రాబాద్ నియోజకవర్గ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్, అడ్డగుట్ట కార్యదర్శి యాదగిరి, గౌరీ నాగరాజు, తార్నాక కార్యదర్శి సయ్యద్ గౌస్,మహిళా హక్కుల నాయకులు శోభ,సువర్ణ. రాములు, యాకయ్య, రమేష్, సింగరయ్య, లెనిన్, దస్తగిరి, యాదగిరి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# భక్తుల మనోభావాలు దెబ్బతినెలా ఆలయ అధికారుల పని తీరు

### -శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ మునివేత పై వచ్చిన
### -ప్రచారాల పై స్పందించిన ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు పోతు అనిల్

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 22 వేములవాడ**



దక్షిణకాశి గా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి అభివృద్ధి పేరుతో ఈరోజు మునివేస్తున్నాం అని సోషల్ మీడియాలో న్యూస్ లో రావడం భక్తుల హిందువుల మనోభావాలు దెబ్బతిసేలా వున్నాయిని అభివృద్ధి ఇతర పనులకు సమయం ఇప్పుడే దొరికిదని విశిష్ట కార్తీక మాసం లో శివయ్యకు పూజలు దీపారాధన ఎంతో మందికి మొక్కులు ఉంటాయిని శివ రాత్రి తరువాత పనులు చేసుకోవాలని హిందూ సంఘాలు రాజకీయ పార్టీలు చెప్పిన కూడా ఆలయ అధికారులు వారికి ఇష్టం వచ్చినట్లు భక్తులకు దర్శనాలు బంద్ చేస్తయున్నామని. మళ్ళీ లేదు లేదు దర్శనం కల్పిస్తాంని భక్తులను ఇబ్బందులకు గురిచేయడం సరైన పద్ధతి కాదనితుఫాన్ హెచ్చరికలాగా చేయడం హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయిని వెంటనే ఆలయ ఈఓ మీడియా ముఖంగా మాట్లాడి తగు నిర్ణయం చెప్పాలి అని లేని పక్షంలో ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ధర్నాలకు దిగుతామన్నారు

# జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇంట్లో దీపావళి నోములు కార్యక్రమంలో పాల్గొన్న కొమ్మూరి

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 22 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ గారి స్వగృహంలో (జనగామ మండలం శామీర్ పేట (గ్రామంలో) ... దీపావళి నోములు (కేదారి నోములు) సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ,వారి కుటుంబ సభ్యులతో మరియు గ్రామస్తులతో సరదాగా గడిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డిఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ గొండ కృష్ణ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ వంగల కళ్యాణి,సీనియర్ నాయకులు సాదం మధుసూదన్ , శివరాత్రి కుమార్, సాదం జంపన్న, చలపతి రెడ్డి, వీరమల్లు,కడారు ప్రవీణ్,శ్రీనివాస్ గౌడ్,పత్తి నరేందర్, బషీర్, తాంద్ర ప్రవీణ్,పత్తి ప్రకాశ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్,మంద్ర కుమార్,రవి,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు తాంద్ర నర్సింగరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాషా, నాగరాజ్ గౌడ్, కనకరాజు యాదవ్,అరవింద్, కుమార్,రాజు,సాగర్,వినయ్, భాస్కర్,శ్రీను,రాజేష్, పవన్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మున్నూరు కాపుల సింహ గర్జన.



### -మున్నూరు కాపుల జనాభా గుర్తించి ప్రభుత్వలకు ఇస్తాం
### -మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య.

రాష్ట్రం లో మున్నూరు కాపు జనాభా ను నిర్ణయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలకు అందిస్తామని, అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే, సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్నమని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు. గంభీరావుపేటలో బుధవారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. కులగనన సర్వే లో మున్నూరు కాపుల సంఖ్య తక్కువ గా ఉందని, అందుకే సభ్యత్వ నమోదు చేసి ప్రభుత్వలకు ఇస్తామన్నారు. మున్నూరు కాపులకు మంత్రి పదవి కావాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రాల్లో సంఘ భవనాలు నిర్మించాలని త్వరలో మున్నూరు కాపుల సింహ గర్జన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా అధ్యక్షులు కల్లూరి చందన, మండల అధ్యక్షులు మేకర్తి బిక్షపతి, నాయకులు కిరణ్ బాబు, ఎర్ర నర్సయ్య, బోయన్నగారి లింగం, గంట అశోక్, శెట్టి రవి, హన్మాండ్లు, వేశాల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే....

### -ఎవరైనా రాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు....
### డ్రగ్స్ వాడవద్దు...
### -ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి....
### -గాంధీ మెడికల్ కాలేజ్ విద్యార్థులకు ఈస్ట్ జోన్ డిసిపి పలు సూచనలు....
### హైదరాబాద్....



**మేకార్తీ దినపత్రిక**
మీరు కష్టపడి సంపాదించిన సీటు ఎంతో విలువైనది, మీ భవిష్యత్తు ఇప్పుడు మీ చేతుల్లోనే ఉంది అనీ గాంధీ మెడికల్ కాలేజ్ మొదటి సంవత్సరం విద్యార్థుల ను ఉద్దేశించి ఈస్ట్ జోన్ డీసీపీ బి. బాలస్వామి పలు సూచనలు చేశారు. ఈ మేరకు బుధవారం గాంధీ మెడికల్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఈస్ట్ జోన్ డిసిపి బి బాలస్వామి ఐపీఎస్ పాల్గొని మాట్లాడారు. కష్టపడి చదివి ప్రజలకు వైద్య సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. డాక్టర్ వృత్తిలో పేషెంట్ల ను సానుభూతితో చూసి, వారికి సేవ చేయడం మీ ప్రధాన బాధ్యత అని తెలిపారు. సీనియర్స్ తో పరిచయాలు కలిగి, కొత్త అనుభవాలు పంచుకోవడం మంచిదనీ, కానీ ఎవరైనా ర్యాగింగ్ చేసినా, ఇబ్బంది కలిగించినా, మానసికంగా, శారీరకంగా ఎవరైనా ఇబ్బంది కలిగించినా వెంటనే అడ్మినిస్ట్రేషన్ ను గాని, యాంటీ ర్యాగింగ్ కమిటీ, ప్రిన్సిపల్ కు గాని, మీ ప్రొఫెసర్ లకు గానీ, పోలీస్ శాఖను గాని సంప్రదించాలనీ సూచించారు. ర్యాగింగ్ కు పాల్పడినవారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారిని కాలేజీ నుండి డిస్మిస్ చేసి, ఇతర విద్యాసంస్థల్లో అడ్మిషన్ అవకాశాలు లేకుండా చర్యలు తీసుకోబడతాయన్నారు. తెలంగాణ ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ 1997 సెక్షన్ 3 ప్రకారం ర్యాగింగ్‌ను ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ లోపల గాని, బయట గాని పూర్తిగా నిషేధించారనీ చెప్పారు. డ్రగ్స్ వాడవద్దని, డ్రగ్స్ వాడిన, కలిగి ఉన్నా, ఇతరులకు సప్లై చేసినా వారి పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. డ్రగ్స్ అలవాటు మీ భవిష్యత్తును నాశనం చేస్తుందని సూచించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ సూసైడ్ వంటి తీవ్ర చర్యలు చేయరాదనీ సూచించారు. అత్యవసర సమయంలో మెడికల్ టోల్ ఫ్రీ నంబర్ లేదా 100కు కాల్ చేయవచ్చన్నారు. సోషల్ మీడియా వాడేప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, మీ వ్యక్తిగత వివరాలు తెలియని వ్యక్తులతో పంచుకోవద్దనీ ఉపోద్ఘటించారు. సోషల్ మీడియాలో ఎవరైనా బెదిరించినా, బ్లాక్ మెయిల్ చేసినా లేదా డబ్బు డిమాండ్ చేసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఇందిర, గాంధీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, ఆర్ఎంఓ-1 డాక్టర్ శేషాద్రి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు, చిలకలగూడ ఏసీపీ కె.శశాంక్ రెడ్డి, ఇన్స్పెక్టర్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

### - మద్దూర్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం
### -కొమురవెల్లి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 22**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**





పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమంలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు సుమారు 100 ,మంది విద్యార్థులు, పాల్గొన్నారు. వారికి పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ ఫంక్షన్ చట్టాలు అమలుపరుస్తున్న తీరు, కేసులు నమోదు, నేరస్తులను పట్టుకోవడం, ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, జరుగుతున్న సైబర్ నేరాల గురించి, పోలీస్ స్టేషన్లో ఉన్న వివిధ గదులు మరియు సీసీ కెమెరాలు ఫంక్షన్, డయల్ 100 ప్రాముఖ్యత, బ్లూ కోర్ట్స్, పెట్రో కార్, పోలీసుల ముఖ్య విధుల గురించి తదితర అంశాల గురించి, పోలీసులు ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీ, సీఈఆర్ ద్వారా ఫోన్లో రికవరీ,కమ్యూనికేషన్ విహెచ్ఎఫ్ సెట్ తదితర అంశాల గురించి అవగాహన కల్పించిన ఎస్ఐలు నవీన్, షేక్ మహబూబ్, రాజు గౌడ్

# ఆడెపు చంద్రయ్యను పరామర్శించిన కొమ్మూరి ప్రతాపరెడ్డి

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 22 చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేర్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆడెపు చంద్రయ్య ని వారి స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఇటీవల ఆడెపు చంద్రయ్య కంటి సంబంధిత కేటరాక్ట్ ఆపరేషన్ చేయించుకున్నందున, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరితగతిన పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకుల ఆరోగ్యం, సంక్షేమం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆడెపు చంద్రయ్య త్వరగా కోలుకుని తిరిగి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ శివ సాయి క్షేత్రం లో స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు

మేకార్తీ దినపత్రిక



కంచికచర్ల బైపాస్ రోడ్డు పక్కన ఉన్న శ్రీ శివసాయి క్షేత్రంలో ఆలయ ధర్మకర్తలు గద్దె ప్రసాద్ పావని పుణ్య దంపతుల అధ్వర్యంలో కార్తిక మాసం ప్రారంభం ఈ రోజున బుధవారం నుంచి శివసాయి క్షేత్రంలో అన్నదాన కార్యక్రమం సద్ది ప్రాంబించేదరు మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు కావున అయ్యప్ప స్వాములు గోవిందా స్వాములు ఆంజనేయ స్వాములు భవాని స్వాములు తిరుపతమ్మ స్వాములు శివ స్వాములు దీక్ష పరులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు అన్నదాన కార్యక్రమానికి భక్తులు విరాళాలు ఇవ్వవలసిన వారు శివసాయి క్షేత్రం లో సంప్రదించగలరు

## మానవత్వం చాటుకున్న గంగదేవిపల్లి యువ నాయకుడు

– గోనె నాగరాజ్

మేకార్తీ దినపత్రిక



గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామానికి చెందిన యువజన నాయకుడు గోనె నాగరాజ్ మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు. ఇటీవల రోడ్డుపై మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్న ఒక అభాగ్యుని గమనించిన ఆయన, నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ముందుకు వచ్చి ఆ వ్యక్తిని తన ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ స్నానం చేయించి, ఆహారం పెట్టి, కొత్త బట్టలు అందజేశారు. ఈ సంఘటనను చూసిన గ్రామ ప్రజలు గోనె నాగరాజ్‌ను అభినందించారు. “ఈ రోజుల్లో కన్నవారే సరిగా పట్టించుకోని కాలంలో, ఒక పరాయివాడి పట్ల చూపిన ఈ దయా భావం చాలా గొప్పది” అంటూ పలువురు ప్రశంసలు కురిపించారు. సామాజిక సేవ పట్ల ఎప్పుడూ ముందుండే నాగరాజ్ చర్య మానవతా విలువలకు అద్దం పడిందని గ్రామ పెద్దలు, యువత అభిప్రాయపడ్డారు.

## మృత్యువు కుటుంబాలను పరామర్శించిన డా.పెసరు విజయచందర్ రెడ్డి

మేకార్తీ దినపత్రిక



దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు వీసం రమణారెడ్డి తండ్రి వీసం రామచంద్రారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పావుడాల మధుకర్,మాజీ మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శులు సూర చందర్, గండు ముఖేష్, గండు పరుశురాం, గోగుల సమీ రెడ్డి, కార్తీక్, మహేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ శివ సాయి క్షేత్రం లో స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు

మేకార్తీ దినపత్రిక



కంచికచర్ల బైపాస్ రోడ్డు పక్కన ఉన్న శ్రీ శివసాయి క్షేత్రంలో ఆలయ ధర్మకర్తలు గద్దె ప్రసాద్ పావని పుణ్య దంపతుల అధ్వర్యంలో కార్తిక మాసం ప్రారంభం ఈ రోజున బుధవారం నుంచి శివసాయి క్షేత్రంలో అన్నదాన కార్యక్రమం సద్ది ప్రాంబించేదరు మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు కావున అయ్యప్ప స్వాములు గోవిందా స్వాములు ఆంజనేయ స్వాములు భవాని స్వాములు తిరుపతమ్మ స్వాములు శివ స్వాములు దీక్ష పరులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు అన్నదాన కార్యక్రమానికి భక్తులు విరాళాలు ఇవ్వవలసిన వారు శివసాయి క్షేత్రం లో సంప్రదించగలరు

## ఠాకూర్ ప్రభాకర్ సింగ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

మేకార్తీ దినపత్రిక



వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో బిజెపి పార్టీ పట్టణ నాయకులు ఠాకూర్ శివనాగరాజ్ సింగ్, పట్టణ ఉపాధ్యక్షుడు ఠాకూర్ విజయ్ సింగ్ ల తండ్రి బిజెపి సీనియర్ నాయకులు ఠాకూర్ ప్రభాకర్ సింగ్ అనారోగ్యంతో మరణించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభాకర్ సింగ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొత్తగూడెంలో

**– ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వీసీ,విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో మంత్రి తుమ్మల భేటీ**

**–ఆధునిక మౌళిక సదుపాయాలతో ప్రతిష్టాత్మక ప్రణాళిక**

**– సి ఎస్ ఆర్ నిధుల సమీకరణకు మంత్రి తుమ్మల కృషి**



మేకార్తీ దినపత్రిక

దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో అత్యాధునిక వసతులతో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠమైన ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సెక్రటేరియట్‌లో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో సమావేశమయ్యారు. యూనివర్సిటీ నిర్మాణ ప్రగతిపై చర్చించి, అవసరమైన సూచనలు చేశారు.

ప్రపంచంలో రెండో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొత్తగూడెం లో మంత్రి తుమ్మల మాట్లాడుతూ కొత్తగూడంలోని మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ విద్యా చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఇది భారతదేశంలో తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కాగా, ప్రపంచంలో రెండోది మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. ప్రతిష్ఠాత్మక ఈ విద్యాసంస్థకు మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం గౌరవప్రదమైన నిర్ణయం తీసుకున్నదని తెలిపారు.

### ఆధునిక సదుపాయాలు కలిగిన క్యాంపస్ కావాలి” మంత్రి తుమ్మల

యూనివర్సిటీని అన్ని రకాల ఆధునిక మౌళిక సదుపాయాలతో, భవిష్యత్ తరాలకు అనుగుణంగా రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, అధ్యాపకులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా తరగతి గదులు, హాస్టళ్లు, గ్రంథాలయాలు,ప్రయోగశాలలు నిర్మించాలన్నారు. యూనివర్సిటీ భవన నిర్మాణ రూపకల్పనను దేశంలోని అగ్రశ్రేణి ఆర్కిటెక్ట్‌ల ద్వారా రూపొందించి, అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన మోడల్‌గా తీర్చిదిద్దాలని సూచించారు.

### పీహెచ్ .డి. కోర్సులు వచ్చే ఏడాది నుంచే

ప్రస్తుతం ఉన్న మైనింగ్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్ (యూ జి) మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు.

వచ్చే విద్యా సంవత్సరం నుంచే పీహెచ్ .డి. కోర్సులు ప్రారంభించాలనే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తో చర్చలు జరిపి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.

“ఈ యూనివర్సిటీ నుంచి భవిష్యత్ భూశాస్త్రవేత్తలు, ఖనిజ నిపుణులు, పర్యావరణ శాస్త్రవేత్తలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు” అని తుమ్మల విశ్వాసం వ్యక్తం చేశారు.

### సి ఎస్ ఆర్ నిధులతో ప్రాజెక్ట్ ముందుకు

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన భారీ నిధుల సమీకరణ కోసం ఎన్ ఎం డీసీ, సింగరేణి, కోల్ ఇండియా సంస్థల ప్రతినిధులతో ఇప్పటికే చర్చించినట్లు మంత్రి తెలిపారు. వారి సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా యూనివర్సిటీకి నిధులు మంజూరు చేసేలా సమన్వయం జరుగుతోందన్నారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రిని కలిసి యూనివర్సిటీ నిర్మాణ ప్రణాళిక, నిధుల అంశాలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. అప్పటివరకు ఆర్కిటెక్ట్ డిజైన్‌లు, ఖర్చు అంచనాలు సిద్ధం చేయాలని” అధికారులను ఆదేశించారు.

### 300 ఎకరాల్లో భవిష్యత్ శాస్త్రవేత్తల కేంద్రం

కొత్తగూడంలో 300 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబోయే ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, విద్యా%-%ఉపాధి రంగాల్లో నూతన దిశగా మారనుందని తుమ్మల అన్నారు.

“ఈ యూనివర్సిటీ తెలంగాణ విద్యా రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది. ఇక్కడి నుంచి వేలాది మంది యువ శాస్త్రవేత్తలు తయారవుతారు. ఇది తెలంగాణకు గర్వకారణం అవుతుంది” అని మంత్రి అభిప్రాయపడ్డారు.

### తెలంగాణ విద్యా రంగంలో నూతన యుగానికి నాంది

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనతో తెలంగాణ విద్యా రంగం కొత్త మైలురాయిని అధిగమిస్తుందని మంత్రి పేర్కొన్నారు. “భూశాస్త్రం, పర్యావరణం, ఖనిజ సంపదల వినియోగం, వాతావరణ మార్పులపై పరిశోధనలో ఈ యూనివర్సిటీ ప్రముఖ కేంద్రంగా నిలుస్తుంది. మన భవిష్యత్ తరాలు ప్రకృతి వనరులను సంరక్షించేందుకు శాస్త్రీయ దృష్టికోణాన్ని అలవరుచుకుంటాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి పనులు అన్ని సగం పనులే అని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ధ్వజమెత్తారు



. సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో వడ్ల, మక్కల కొనుగోలు కేంద్రాలు ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించి మాట్లాడారు. మక్కల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా ఆలస్యం చేసిందన్నారు. ఇప్పటికే సిద్దిపేట మార్కెట్ యార్డ్ పరిధిలో 14 వేల క్వింటాల్ల మక్కలు రైతులు రూ.16 వందల నుంచి 18 వందల చొప్పున దళారులకు అమ్ముకొని నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు 18 క్వింటాల్ల మక్కలు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం మెలిక పెట్టడం సరికాదన్నారు. ఎకరాకు 25 నుంచి 30 క్వింటాల్ల మక్కలు పండిస్తారని ప్రభుత్వం ద్వారా 18 క్వింటాల్లు మద్దతు ధరకు కొనుగోలు చేస్తామంటే మిగిలిన పంట దళారులకు అమ్ము కోవాలా అని సీఎం రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. పండిన పంట అంతా కొనుగోలు చేస్తాం, బోనస్ ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి కోతలు పెట్టడం సరికాదన్నారు. దొంగలు పడ్డ తర్వాత ఆరు నెలలకు కుక్కలు మొరిగి నట్లు ఆలస్యంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నేడు నిబంధనల పేరిట అన్నదాతల గోస పుచ్చుకోవడం సరికాదని అసహనం వ్యక్తం చేశారు. కొనుగోలు నిబంధనలు ఎత్తి వేసి రైతులు పండించిన పంట అంత కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణ మాఫీ సంగం, రైతు బంధు రెండు పంటలు ఇచ్చి రెండు పంటలు ఎగగొట్టితివి, అన్ని పంటలకు బోనస్ అని వరి మాత్రమే ఇచ్చి ఒక పంటకు బోనస్ ఇచ్చి మరో పంటకు ఎగగొట్టావు.. మక్కలు సంగం మాత్రమే కొట్టా అట్టున్నాడని అన్నారు. రేవంత్ రెడ్డి పాలన అంత సగం సగం ఆగమాగం అని హరీష్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సిద్ధ రామేశ్వర స్వామి స్వయంభు లింగ మహా క్షేత్ర, ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం..

మేకార్తీ దినపత్రిక



కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండల కేంద్రంలోని సిద్ధ రామేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యులతో షబ్బీర్అలీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. సిద్ధరామేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ గా, తాటిపాముల లింబాద్రి, వైస్ చైర్మన్ గా అందే దయాకర్ రెడ్డి, డైరెక్టర్లుగా, సింగారపు నర్సమ్మ, నీలా అంజయ్య, అనుగు అమృత, సామ సంతోష్ రెడ్డి, పెంజర్ల ఈశ్వర్ రెడ్డి, ముత్తన్న ఓల్ల కిష్టయ్య, నాగర్తి రమేష్ రెడ్డి, గుడిసె నారాయణ, లింగి భాగయ్య, మోకాళ్ళ బాపురెడ్డి, చీకోటి ప్రభాకర్, అక్కు కార్తీక్, ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. భిక్కనూరు సిద్ధ రామేశ్వర ఆలయం చాలా పురాతన మైనది మరియు మహిమలు గల దేవాలయం సిద్ధ రామేశ్వర ఆలయం ద్వారానే బిక్కనూరు గ్రామానికి దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది ఈ ఆలయం నా నియోజకవర్గంలో ఉండడం నా అదృష్టం నాకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన సిద్ధ రామేశ్వరుడు ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని సిద్ధ రామేశ్వరుని కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని దాన్ని గుడి అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోరికలు కోరుకున్న వారికి కోరికలు నెరవేరుతాయని ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారుఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు సురేష్ కుమార్ షట్కర్ మాట్లాడుతూ. నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు సిద్ధ రామేశ్వర ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకార ఉత్సవంలో పాల్గొని స్వామివారి దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది షబ్బీర్ అలీ ముస్లిం అయినా ఆలయాల అభివృద్ధిలో ముందు వరుసలో ఉంటారు సిద్ధ రామేశ్వరాలయం చాలా పురాతనమైనది మరియు మహిమలు గల ఈ ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, ఎడ్ల రాజిరెడ్డి, భీమ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి, సుతారి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మిరాజాగౌడ్ ,జనగామరాజు, బల్యాలసుదర్శన్, గోనె శ్రీనివాస్, దేవరాజ్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, లింగారెడ్డి, ఐరెని సందీప్, గంపప్రసాద్, నరసింహారెడ్డి, అంతంపల్లి సుధాకర్ రెడ్డి గుడుగుల శ్రీనివాస్,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ మణికంఠ నవయుగ కోలాటం బృందాలు

**– శ్రీ రామాంజనేయ కోలాటం భజన బృందం గురువు మాస్టర్ మణికంఠ సైదులు ఆధ్వర్యంలో కనుల విందు గా కోలాటం**

మేకార్తీ దినపత్రిక
శ్రీ రామాంజనేయ కోలాట బృందం కోలాటం మాస్టర్ మణికంఠ సైదులు ఆధ్వర్యంలో మన ఉత్తమ్ పద్మావతి నగర్ కాలనీ కోదాడ పార్కు యందు నిర్వహించిన కోలాటం ఆట పాట రిహార్సల్స్ ప్రోగ్రాం లో ఆర్కెస్ట్రా ఐదుగురు సింగర్స్ లతో చక్కటి ఆహ్లాదకర వాతావరణం లో నిర్వహించిన ప్రోగ్రాం కు ముఖ్యఅతిథిగా మేడవరపు అశోక్ రావు రాధికా దంపతులు పాల్గొనడం జరిగింది అశోక్ రావు మాట్లాడుతూ దక్షిణ భారత రాష్ట్రాలలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో ప్రసిద్ధి పొందిన సాంప్రదాయ కోలాటం కళా నృత్యం అని తెలియజేస్తూ ఇది ఐక్యతకు ప్రతీక( అందరూ కలిసి సమన్వయంగా నృత్యం చేయడం ద్వారా ఏకతను సూచిస్తుందని తెలియపరుస్తూ ఇది ఆనందం ఉత్సాహంతో పాటు మనిషి స్ట్రాంగ్ గా ఏర్పడడానికి కూడా ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది ఇది మన కాలనీలో నిర్వహించడం అదృష్టంగా భావించవచ్చు ఈ కోలాటం ప్రదర్శిస్తున్న మహిళామణులు అక్కలు చెల్లెలు చాలా బాగా ఆట అలసట లేకుండా ఆనందంగా వేస్తున్నారని కొనియాడారు ఈ ప్రోగ్రాం లో కాలనీ పెద్దలు డి వి జీవన్ నాయక్ కొంపల్లి శ్రీనివాసరావు రియల్ ఎస్టేట్ కొంపల్లి నాగేశ్వరావు మనం టీం సభ్యులు సురేష్ కొమ్ము శీను కోటి నాగేష్ కష్టాల సైదులు చంద్రకళ నాగలక్ష్మి సరిత సునీత స్వాతి మంగ యశోదర మేడం పాల్గొన్నారు శ్రీ రామాంజనేయ కోలాట బృందం వారిచే డి వి జీవన్ నాయక్ కొంపల్లి శ్రీనివాసరావు రియల్ ఎస్టేట్ వేమూరి సత్యం సిద్దయ్య నాగేశ్వరావు సర్వయ్య వెంకటేష్ చిరు సత్కార%శీ% శ్రీ రామాంజనేయ కోలాటం బృందం వారిచే మేడవరపు అశోక్ రావు రాధిక దంపతులకు చిరు సత్కార మేడవరపు అశోకరావు రాధికా దంపతుల శ్రీరామాంజనేయ కోలాట బృందం మాస్టర్ శ్రీ మణికంఠ సైదులు గురువు గారికి చిరు సత్కారం మన కాలనీ మహిళా కోలాటం టీం శ్రీరామాంజనేయ కోలాటం భజన బృందం రీహార్సల్ ప్రోగ్రాం ఆర్కేస్ట్రా కీ బోర్డు ఫ్యాడ్ సింగర్స్ డీజే బాక్సులతో చక్కని కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కాలనీ పెద్దలు రాధికా అశోక్ దంపతులు మనం గ్రూప్ సభ్యులు మరియు పెద్దలు పాల్గొని ఆటను ఆసాంతం ఆస్వాదిస్తూ వారి మాటల్లో ప్రసంగించి మన టీం తో సరదాగా ఓ డాన్స్ మూమెంట్స్ చేస్తూ అందరూ ఆనందంగా ఉండాలని ఎంకరేజ్మెంట్ తో సమాజం లో అందరూ ఐకమత్యంగా ఆరోగ్యంగా ఉండేందుకు కోలాటం కళా నృత్యం ఉపయోగం ఉంటుందని తెలియపరచడం జరిగింది గత 30 రోజులుగా ఆట పాట గురువు మణికంఠ బాబు నిర్మల్ శిక్షణ లో సభ్యులు చక్కగా నేర్చుకోవడం జరిగింది కాలనీ పెద్దల శ్రీ బాల్ రెడ్డి అధ్యక్షుడు మంగయ్య ప్రముఖులు సలహా సూచన సహకారం తో ఆనందంగా ఉన్నారు ఈ దీపావళి పండుగ పర్వదినం సందర్భంగా అందరి జీవితాలలో వెలుగు ప్రసాదించాలని కోరుతూ అనేక పండుగ పర్వదిన తిరుపతి దేవస్థానం యందు ప్రదర్శన గావించాలని కోరారు శ్రీ మణికంఠ నవయుగ కోలాటం బృందాలు వర్ధిల్లాలి అందరూ ఆనందంగా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు

# బీసీల కోసం ప్రశ్నించిన మొట్టమొదటి టీఆర్పి పార్టీ

మేకార్తీ దినపత్రిక



జహీరాబాద్ నియోజకవర్గంలో టిఆర్టి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి జ్యోతి పండాల్, మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి బీసీలకు న్యాయం జరగడం లేదని, బీసీల కోసం ప్రశ్నించిన మొట్టమొదటి ఒకే ఒక నాయకుడు తీన్మార్ మల్లన్న బీసీలకు న్యాయం జరగాలని ఒక ఆశయంతో బీసీలందరి కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించడం జరిగింది. టిఆర్పి పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశానుసారం జిల్లా నియోజకవర్గాల ఆడహక్ కమిటీ, కన్వీనర్లు,కో కన్వీనర్లను నియమించడానికి ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పర్యటించాలని నిర్ణయించుకున్నాను. ఈ పర్యటనలో ఆశావాహుల పేర్లను సేకరించి రాష్ట్ర కమిటీకి వారి పేర్లను ఇవ్వడం జరుగుతుంది. కావున టిఆర్పిఅలాగే ఎవరైనా టిఆర్పి పార్టీలో చేరాలని అనుకున్న వారైనా, ఉమ్మడి మెదక్ జిల్లాలో కన్వీనర్ గా కో-కన్వీనర్ గా పనిచేయడానికి ఆసక్తి గలవారు నన్ను సంప్రదించవచ్చని తెలిపారు.

# నందివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్..

**-మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**
**-కష్టపడి చదివి పదవ తరగతి లో మంచి ఫలితాలు సాధించాలి**

మేకార్తీ దినపత్రిక
కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం నందివాడ గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత అయ్యేలా సన్నద్ధం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు .అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేలా చూడాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి చదువులో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు.10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని సిలబస్ ఎంత వరకు పూర్తయిందని తదితర ప్రధానో పాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.10 వ తరగతి విద్యార్థుల చేత బోర్డు పై ఉన్న పదాలను చదివించారు. విద్యార్థులు అందరూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని 100% ఉత్తీర్ణత సాధించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎండిఎం మధ్యాహ్న భోజనం ను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనీ, నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి ఆహారం అందించాలని, వంట చేసేటప్పుడు,వడ్డించేటప్పుడు శుభ్రత పాటించాలని అన్నారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అదే విధంగా స్లాబ్ పై పేరుకుపోయిన చెత్త ను ఎప్పటికప్పుడు సానిటేషన్ వర్కర్స్ చే శుభ్రం చేయించాలని పేర్కొన్నారు కలెక్టర్ వెంట డీఈవో



రాజు, ఎంఈఓ రామస్వామీ ఎమ్మార్వో శ్వేత ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ , ఎంపీ ఓ సవిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం: ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ బొజ్జ హేమంత్ ఆగ్రహం

మేకార్తీ దినపత్రిక



ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్పెక్ట్రా హైస్కూల్‌లలో సోమవారం ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ బొజ్జ హేమంత్ పాల్గొని విద్యార్థులకు సభ్యత్వాలను అందించారు. ఈ సందర్భంగా హేమంత్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఎనిమిది వేల కోట్ల పైగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, మిస్ కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హేమంత్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రియుడి మోజులో భర్త హత్య..

మేకార్తీ దినపత్రిక
ప్రియుడి మోజులో పడి భర్తను హత్య చేయించిందో భార్య అలాగే జల్సాల కోసం వృద్ధురాలు హత్య చేశాడు ఓ యువకుడు ఈ ఘటనల వివరాలను బుధవారం కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు.అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను ఓ భార్య హత్య చేస్తే.జల్సాలకు అలవాటు పడి వృద్ధురాలి మెడలో ఆభరణాలు అపహరించి హతమార్చాడు మరో ప్రబుద్ధుడు.కామారెడ్డి జిల్లాలో జరిగిన రెండు హత్యలకు సంబంధించిన వివరాలను బుధవారం పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు. ఈనెల 16న గాంధారి శివారులోని చద్మల్ రోడ్డులో కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉందని పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. నేరెల్కు చెందిన ఓ యువకుడు ఇచ్చిన సమాచారంతో పోలీసులు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించారు.ఈ కేసు వివరాలు.మేడ్చల్ మల్కాజ్గికి చెందిన నరేశ్ దంపతులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇలా పని చేసుకునే క్రమంలో ఆంజనేయులు అనే వ్యక్తితో నవనీతకు పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఒకరోజు బడాపహాడ్ దర్గా వద్దకు వెళ్లామని ముగ్గురు కలిసి రెండు బైక్ పై వెళ్లారు. అక్కడ ఇద్దరు క్లోజ్ గా ఉండడం గమనించిన నరేశ్ భార్యను వేధించడం మొదలుపెట్టాడు. దాంతో నరేశ్ అడ్డు తొలగించుకోవడానికి మరోసారి బడపహాడ్ వెళ్లి వద్దామని బయలుదేరారు. తిరిగి గాంధారికి రాగానే అక్కడ వైన్ షాపులో మద్యం తీసుకుని చద్మల్ రోడ్డులో నరేశ్కు తాగించారు.మత్తులో ఉన్న నరేశ్ ఛాతిపై దాడి చేసి హత్య చేశారు. మృతదేహాన్ని గుర్తు పట్టకుండా ఉండేందుకు పెట్రోల్ బంకులో పెట్రోల్ తీసుకుని.. శవాన్ని కాల్చి కాలువలో పడేసి వెళ్లిపోయారు.సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు హైదరాబాద్ ఇద్దరిని అరెస్ట్ చేశారు. వారి నుంచి ఒక బైక్, మొబైల్ స్వాధీనం చేసుకుని రిమాండ్కు తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో కీలక సమాచారం అందించిన నేరెల్ యువకుడిని ఎస్పీ సన్మానించారు.జల్సాలకు అలవాటు పడి.మరో కేసులో.జల్సాలకు అలవాటు పడిన ఓ వ్యక్తి వృద్ధురాలి మెడలో ఆభరణాలు దొంగిలించి హత్య చేశాడని



ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. నస్రుల్లాబాద్ అంకోల్ తండాకు చెందిన గుగులోత్ రాధిబాయి అనే వృద్ధురాలు దీపావళి రోజున హత్యకు గురైందన్న ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల విచారణలో వృద్ధురాలి ఇంటి ఎదురుగా ఉంటున్న మెగావత్ సవాయి సింగ్ అనే వ్యక్తి హత్యకు పాల్పడ్డాడని గుర్తించారు.మద్యం తాగడం, పేకాట ఆడడం, ఇతర జల్సాలకు అలవాటు పడిన సవాయి సింగ్ దీపావళి రోజు వరుసకు నానమ్మ అయిన రాధిబాయి ఆశీర్వాదం తీసుకోవడానికి ఇంట్లోకి వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో వృద్ధురాలి చేతులకు ఉన్న రెండు కడియాలు దొంగిలించి వృద్ధురాలి తలను నేలకేసి కొట్టి గొంతు నులిమి హత్య చేశాడు.అనంతరం అక్కడినుంచి పారిపోయే క్రమంలో బయట ఉన్న మరొక మహిళను గాయపర్చాడు. కడియాలు అమ్మడానికి బుధవారం వెళుతుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. 2021లో మరొక వ్యక్తితో కలిసి బాన్సువాడ టీచర్స్ కాలనీలో ఉన్న బంధన్ ప్రైవేట్ బ్యాంక్లో కంప్యూటర్ దొంగిలించిన కేసులో సవాయి సింగ్ను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అలాగే చిన్నచిన్న చోరీలు చేసి వాటిని అమ్మగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవాడు. ఇతనిపై నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్లో సస్పెక్ట్ షీట్ ఉందని ఎస్పీ తెలిపారు. నిందితుని నుంచి వెండి కడియాలు స్వాధీనం చేసుకుని రిమాండ్కు తరలిస్తున్నట్టు ఎస్పీ తెలిపారు.

# పశువుల తొట్టిలోని నీరు తాగుతున్న విద్యార్థులు

**- విద్యార్థులు త్రాగునీరు లేక అవస్థలు పడుతున్నారు**

మేకార్తీ దినపత్రిక






మునిపల్లి.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద గోపులారం గ్రామంలో త్రాగడానికి నీరు లేక స్కూల్ కు దగ్గరలో గల పశు వులు త్రాగే నీటిని మధ్యాహ్నం భోజనం తర్వాత విద్యార్థులు త్రాగుచున్నారు ఈ విషయాన్ని గ్రామ యువకులు చూచి ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకురావడంతో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల హెచ్ఎం గారి వివరణ కోరగా స్కూల్లో రన్నింగ్ వాటర్ లేక పశువులు తొట్టి లోని నీరు వస్తుందని అక్కడ వచ్చే నీటిని తాగుతున్నారని తెలియజేయడం జరిగింది ఈ విషయాన్ని విద్యార్థులకు చెప్పి మళ్లీ ఇలాంటి నీరు త్రాగవద్దని విద్యార్థులు తెలియజేస్తానని వివరణ ఇచ్చారు మండల విద్యాధికారి వివరణ కోరగా విద్యార్థుల కోసం మంచినీరు అందుబాటులో ఉంచాలని వివరణ ఇచ్చారు విద్యార్థులు పశు వుల తొట్టిలోని నీరు త్రాగి విష జ్వరాల బారిన పడితే ప్రభుత్వమే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని గ్రామస్తులు యువకులు తెలియజేస్తున్నారు ఈ నీటి సమస్యను పరిష్కరించకపోతే జిల్లా అధికారులకు వినతి పత్రం ఇస్తామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# తిమ్మాపూర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మేకార్తీ దినపత్రిక
జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎలా ఉందని అడిగారు ఉపాధ్యాయుల సరైన బోధన చేస్తున్నారా లేదా సమస్యలు ఏమైనా ఉంటే దృష్టికి తేవాలని విద్యార్థులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు అనంతరం పాఠశాలకు కావాల్సిన కాంపౌండ్ వాల్ గురించి ప్రస్తావించగా మంజూరు కి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిసి డైరెక్టర్ పోడేటి దేవయ్య జువ్వాడి రవి జువ్వాడి సురేష్ రావు లింగాల హరీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com